తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
11 జూన్ 2026
పేజీలు - 8

# 2027 నాటికి మేడిగడ్డ పునరుద్ధరణ పూర్తి

- ఈ ఏడాది నవంబర్-డిసెంబర్‌లో మరమ్మతు పనులు ప్రారంభం
- గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలే కుంగుబాటుకు కారణం
- ప్రాజెక్టుపై సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏతో పరీక్షలు
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మేడిగడ్డలో సాంకేతిక పరీక్షల పనులు పరిశీలన






***జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): '2027 వరకు మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది" అని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం జరుగుతున్న సాంకేతిక పరీక్షల పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం డా. బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును 38 వేల కోట్లతో చేపట్టిందని, అందులో 11 వేల కోట్ల పనులు పూర్తై 30 శాతం పని జరిగిందని గుర్తుచేశారు.***

2014 తర్వాత వచ్చిన ప్రభుత్వం కావాలనే డిజైన్ మార్చి మేడిగడ్డ ప్రాజెక్టు రూపకల్పన చేసిందని, 16.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బంది కలిగిందని తెలియజేశారు. 1,45,000 కోట్లతో చేపట్టిన బ్యారేజీ లోపభూయిష్ట నిర్మా ణం వల్ల కుంగిపోయింది అని మంత్రి ఆరోపించారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశ్లేషిం చేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ వంటి ప్రతిష్టాత్మక సంస్థలచే పరీక్షలు చేయిస్తున్నా మని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, సాంకేతికంగా పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్టును వినియోగం లోకి తెస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా జూన్ చివరి లేదా జూలై మొదటి వారం వరకు అన్ని పరీక్షలు పూర్తి చేస్తామని, నివేదిక ఆధారంగా రీ-డిజైన్ చేపడతామని తెలిపారు.

సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ అనుమతి తీసుకుని వర్షాకాలం తర్వాత నవంబర్-డిసెంబర్‌లో పనులు మొదలుపెట్టి, ఒక వర్కింగ్ సీజన్‌లో పూర్తి చేసి 2027 ఎండాకాలం నాటికి సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పునరుద్ధరణ పనులకు ప్రపంచ ప్రఖ్యాత ఆఫ్రీన్ కంపెనీని డిజైన్ కన్సల్టెంట్‌గా, ఐఐటీ బాంబే నిపుణులతో కలిసి రీ-డిజైన్ చేపడుతున్నట్లు చెప్పారు. భారత సైన్యంలో అనుభవజ్ఞుడైన కల్నల్ పరిషిత్ మెహ్రా చైర్మన్‌గా కమిటీ పర్యవేక్షిస్తోందని, దేశవిదేశాల నిపుణులు పరీక్షలు చేపడుతున్నారని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మ తు పనులు చేపట్టామని, ప్రతి బ్యారేజీ ఫిజికల్ కండిషన్ తనిఖీ చేసి సమస్యలకు మరమ్మతులు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ బ్యూరో, జూన్10,( జనంసాక్షి) జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) కి లేదా నేరుగా తమకు సమాచారం అందించా లని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరిం చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఏకాంతంగా ఉన్న జంటలను బెదిరించి దోపిడీ

- ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు
- నగదు, ఉంగరాలు, మోటార్ సైకిల్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మిల్స్ కాలనీ పోలీసులు

వార్త మెయిన్ 7లో



# గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలి

- రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్
- తోషం గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ

**గుడిహత్నూర్ (జనంసాక్షి)** : గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో డీజీపీ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు డీజీపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడి కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అతిథులను ఆహ్వానిస్తూ కార్యక్రమం కొనసాగింది.



వార్త మెయిన్ 3లో

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట జూన్ 10 (జనం సాక్షి)** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రమైన వాతావరణ కోసం పచ్చదనాన్ని పెంపొందించడానికై నర్సంపేట ఏసిపి,మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్,సిఐ. కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.. కేవలం మొక్కలు నాటడమే కాకుండా,అవి వృక్షాలుగా మారే వరకు ప్రతి ఒక్కరూ దత్తత తీసుకుని నీరు పోస్తూ సంరక్షించాలని..పరిశుభ్రమైన వాతావరణం కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం తమ అందరిపై ఉందని అన్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల నుంచి భూమిని కాపాడుకోవడానికి వృక్ష సంపద ఎంతో అవసరమని..భావితరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి పచ్చని పర్యావరణమేనని తెలిపారు.. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నామని,ప్రజలు తమ ఇంటి ఆవరణలో స్థలం ఉన్నచోట తప్పకుండా మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణానికి ముప్పుగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని,పట్టణాన్ని స్వచ్ఛంగాఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు..మున్సిపల్ యంత్రాంగం పట్టణాన్ని సుందరంగా,పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన రిహాబిటేషన్ కార్యక్రమంలో పాల్గొని .ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు..పేద ప్రజల కోసం ప్రభుత్వం ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు,రిహాబిటేషన్ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి పిలుపునిచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి,రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేంద్ గుప్తా,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,టౌన్ ఎస్సై గూడ అరుణ్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్స్ కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి,పొన్నాల మనిషా ప్రకాష్, దొంగల రజిత,మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత ప్రతి కుటుంబానికి అవసరం



**నెరడిగొండ జూన్10(జనంసాక్షి):** ప్రతిఒక్కరు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ విజిత్ కుమార్ దీక్షిత్ అన్నారు.బుధవారం రోజున నాబార్డు ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వాగ్దారి గ్రామంలో యువతీ యువకులు,గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవలు,స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నెరడిగొండ బ్రాంచ్ మేనేజర్ విజిత్ కుమార్ దీక్షిత్,జిల్లా ఎఫ్ఎల్సీ (ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్) కౌన్సిలర్ అశోక్ లు పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. యువత స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న రుణ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని వినియోగించుకోవాలని అన్నారు.డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించాలని,ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. జిల్లా ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత ప్రతి కుటుంబానికి అవసరమని, చిన్న మొత్తాల పొదుపు కూడా భవిష్యత్తులో ఆర్థిక భద్రతకుదోహదపడుతుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా అందుతున్నందున ప్రతి ఒక్కరూ తమ ఖాతాలను సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ విజయ్ కుమార్ ఉప సర్పంచ్ సోయం లక్ష్మన్ గ్రామ పెద్దలు యువతీ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# కుబీర్ మత్స్యకార సంఘం నూతన అధ్యక్షుడిగా యోగేష్



**కుబీర్, జూన్ 10, (జనంసాక్షి):** కుబీర్ మండల మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా ఎన్నుకున్నారు. బుధవారం నిర్వహించిన ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా తోకల యోగేష్, ఉపాధ్యక్షుడిగా గంట ప్రవీణ్, సెక్రటరీగా దుస్సాం సాయినాథ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, సంఘం ఆర్థిక పురోభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఫలాలను అర్హులైన ప్రతి మత్స్యకారునికి అందేలా చూస్తామని, అందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, మత్స్యకార సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో ముఖ్యతిదిగా పాల్గొన్న తహసీల్దార్



**గీసుకొండ మండలం, జూన్ 10, (జనం సాక్షి )** గీసుకొండ మండలపరిధిలోని శాయంపేట హవెలిలో మంగళవారం రోజున నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో ముఖ్య అతిధిగా తహసీల్దార్ రియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంవలన క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్దులు నేర్చుకుంటారని తహసీల్దార్ పేర్కొన్నారు. తల్లితండ్రులకు ఆర్థిక భారం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థులకు సహాయ సహకారాలు సంకురుస్తుందని అయనఅన్నారు. బడిడు పిల్లలను ప్రభుత్వ బడిలో విద్యావంతులుగా మార్చడం ప్రతి తల్లితండ్రుల ప్రధమ బాధ్యతని తహసీల్దార్ రియాజ్ పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారికి వీడ్కోలు సన్మానం



**నెన్నెల్, జూన్ 10 (జనం సాక్షి )** నెన్నెల్, మండల కేంద్రంలోని రైతు వేదికలో పనిచేసిన వ్యవసాయ విస్తరణ అధికారి రాంచందర్ బదిలీపై వాంకిడికి వెళ్తున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్ రైతులకు అందించిన సేవలను, వ్యవసాయ సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను పలువురు ప్రశంసించారు. రైతులతో సన్నిహితంగా మెలుగుతూ వారి అవసరాలకు స్పందించిన అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిసరి సంతోష్, కార్యదర్శి సురేష్, భాస్కర్, శ్రీనివాస్, కృష్ణస్వామి, తాజ్, రాజు, వంశీ, స్వామి, కుమార్, కిట్టు, తిరుపతి, అశోక్, సాయి మూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశ సేవలో కుబీర్ బిడ్డలు.. విద్యా రంగంలోనూ అగ్రగామి!



**కుబీర్, జూన్ 10, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రానికి చెందిన యువకులు జాతీయ స్థాయిలో మెరిశారు. ప్యాట హరి ప్రసాద్, వడ్నం విష్ణు వర్ధన్ భారత సైన్యంలో 'అగ్నివీర్' ఉద్యోగాలు సాధించగా, రెడ్డిశెట్టి వర్షిత్ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక నేతలు వీరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంత యువతకు వీరు రోల్ మోడల్స్ అని, క్రమశిక్షణతో చదివి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, డాక్టర్ పెంటాజి, నాగలింగం, మల్లేష్, బాలాజీ, సాయినాథ్, విజయ్ కుమార్, దత్తాత్రి, బక్కన్న, శంకర్, గజ్జు పటేల్ తదితరులు పాల్గొని యువతను అభినందించారు.

# ఘనంగా ప్రపంచ నేత్రదాన దినోత్సవం



**హనుమకొండ ప్రతినిధి జులై 10 (జనం సాక్షి) :** హనుమకొండ నక్కలగుట్టలోని మహాకవి కాలోజీ నారాయణరావు విగ్రహం వద్ద ప్రపంచ నేత్రదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ నేత్ర, శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, సంతకాల సేకరణ చేపట్టారు. నేత్రదానంపై ప్రజల్లో చైతన్యం కల్పించడంతో పాటు మరణానంతరం కూడా సమాజానికి సేవ చేయవచ్చునే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.ఈ సందర్భంగా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొన్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ, ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు కార్నియా అంధులకు చూపు ప్రసాదించ వచ్చని తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత హనుమ కొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని, ప్రతి కుటుంబం ఈ విషయాన్ని ఆలోచించాలనిసూచించారు.నేత్రదానంపై ఉన్న అపోహలను ప్రజలు వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సామాజికవేత్తలు, ప్రముఖులు నేత్రదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి తమ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, మాజీ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, పెండ్లి అశోక్ బాబు, మునిగాల పద్మ, విశ్రాంత ప్రధానాచార్యులు మరియు ప్రముఖ చిత్రకారుడు ముంద్రాతి పాపయ్య, బండ సాయి రెడ్డి, బూర రామచందర్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ దేవాలయంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**చిట్యాల, జూన్ 10( జనం సాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రధాని మోదీ దీర్ఘాయుష్షుతో ఉండాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి, భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రముఖ స్థానంలో నిలిపిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలని, మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హనుమంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండ సురేష్, రాయిని శ్రీనివాస్, వల్లల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవి పల్లిలో బడిబాట కార్యక్రమం



**గీసుకొండ మండలం, జూన్ 10 ,(జనం సాక్షి )** గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో మంగళవారం రోజు రాత్రి జెడ్ ఎంపీపీ ఎస్ గంగదేవిపల్లి పాఠశాలల బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గంగదేవిపల్లి గ్రామంలో ఈ బడిబాట కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ శ్రీమతి కూసం స్వరూపరమేష్, పాఠశాల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బాబన్నగారు, ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ రజాక్, జెసింత, ఉపాధ్యాయులు కొండపాక శ్రీనివాసాచార్య గారు ,కల్లూరి వెంకటేశ్వర్లు,పాఠశాల విద్యార్థిని విద్యార్థుల రక్షణ కమిటీ లీడర్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## హన్మకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ .డి .రామ్ కుమార్



**హనుమకొండ ప్రతినిధి జూన్ 10 (జనం సాక్షి) :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ .డి .రాంకుమార్ బుధవారం కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అవుట్ పేషంట్ విభాగం ,ల్యాబ్ ,లేబర్ రూమ్ ప్రసవ గదు లను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఓపి సేవలను ఇంకా మెరుగుపరచాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు కాకపోవడానికి గల కారణాలను వైద్యాధికారి మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పిహెచ్సికి ఆరు కిలోమీటర్ల పరిధిలోనే ప్రధాన ఆసుపత్రులు అందుబాటులో ఉండటంవల్ల ఇక్కడికి రావడం లేదని తెలియజేయగా కనీసం మూడు కిలోమీటర్ల దూరంలోని ప్రజలకు తగిన అవగాహన కలిగించి వారిని పీహెచ్సీలో ప్రసవానికి ప్రోత్సహించాలన్నారు. 30 సంవత్సరం పైబడిన 30,721 మంది కి స్క్రీనింగ్ కు నిర్వహించవలసి ఉండగా 15.167 మందికి పరీక్షలు చేశామని తెలుపగా మిగతా వారందరినీ కూడా పరీక్షించి ప్రభుత్వ మందులు వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతి రిపోర్టును తనిఖీ చేసి కొన్ని పారామీటర్స్ లో వెనుకబడి ఉండడం గమనించి మళ్లీ తనిఖీకి వచ్చేలోపు పూర్తిస్థాయి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి స్థానిక వైద్యాధికారి ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఎమ్మెల్ హెచ్ పి డాక్టర్ ఇర్ఫాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సుకు తరలిన యువత

## బచ్చన్నపేట ఎస్సై ఏ శ్రీకాంత్




**బచ్చన్నపేట జూన్ 10 ( జనం సాక్షి):** అరైవ్ అలైవ్ -డీజీపీ పిలుపునిచ్చిన కార్యక్రమానికి బచ్చన్నపేట యువత భారీగా తరలి వెళ్లిందని స్థానిక ఎస్ఐ ఏ శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలోని మాంగల్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "అరైవ్ అలైవ్ --రహదారి భద్రత అవగాహన కార్యక్రమానికి డీజీపీ అనిల్ కుమార్,ఐపీఎస్.వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొంటారని తెలిపారు. బచ్చన్నపేట నుండి హాజరైన వారిలో యువకులు అఖిల్, అష్రాఫ్ తోపాటు సుమారు 50 మంది యువత పాల్గొని రహదారి భద్రతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్ సీటు బెల్ట్ వినియోగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా యువత ఉత్సాహంగా పాల్గొని రహదారి భద్రతపై తమ బాధ్యతను గుర్తించుకున్నారు

# గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, ఓటరు జాబితా సవరణపై నెన్నెల గ్రామసభలో విస్తృత చర్చ



**నెన్నెల్, జూన్ 10(జనం సాక్షి )** నెన్నెల మండలంలోని నెన్నెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎండీ ఇబ్రహీం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో వరదల నిర్వహణ, భద్రతా చర్యలు, ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ--2026, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, హరితహారం, గ్రామాభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో శ్రీనివాస్, సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి సంరక్షణ, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటరు జాబితా సవరణలో ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామసభలో ఉపసర్పంచ్, ఎస్ఐ రామకృష్ణ, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మధుమోహన్, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి



**నల్లబెల్లి, జూన్ 10 (జనంసాక్షి):** ఎలాంటి అనుమతులు , గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చెట్లను నరికిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని ముచ్చింపుల గ్రామ గ్రామపంచాయతీ, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను గ్రామ సర్పంచ్ ఇస్తారు శేఖర్ అనుమతి లేకుండా నరికి వేశాడని వార్డు సభ్యులు ఆర్డీవో ఉమారానికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు వందల కోట్లు ఖర్చు పెడుతుంటే గ్రామ ప్రధాన పౌరుడై ఉండి పర్యావరణాన్ని కాపాడాల్సింది పోయి చెట్లను నరికి వేయడం ఆందోళనను కలిగిస్తుందని వాపోయారు. గత ప్రభుత్వంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచితే అట్టి పల్లె ప్రకృతి వనాన్ని జెసిబి సహాయంతో ధ్వంసం చేసే మొక్కలను నాశనం చేశారని ఆరోపించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గంగాపూర్ గేట్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు..

## ఆర్ఓబి నిర్మాణం కోసం భూ సర్వే నిర్వహణ.



**రెబ్బెన,జూన్10(జనం సాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని గంగాపూర్ గేట్ నంబర్-71 కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్ఓబీ నిర్మాణ ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. ఇటీవల జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు గేటు సమస్యను వివరించి, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం రైల్వే శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతిపాదిత ఆర్ఓబీ నిర్మాణానికి సంబంధించి భూ సర్వే నిర్వహించారు. సర్వే కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వాగతిస్తూ, సమస్య పరిష్కారానికి ఇది తొలి అడుగుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆర్ఓబీ సర్వే నిర్వహణకు స్పందించిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, రైల్వే బోర్డు సభ్యుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలంలకు రెబ్బెన మండల ప్రజలు, భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గంగాపూర్ గేట్-71 సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించి, ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బాధ్యతను మించిన మానవత్వం

## ఆపదలో అండగా నిలిచిన పర్వతగిరి సీఐ రాజగోపాల్

**పర్వతగిరి జూన్ 10: (జనం సాక్షి)** ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో రోడ్డుపై ప్రమాదం జరిగితే చూసీచూడనట్లు వెళ్లిపోయే ఈ రోజుల్లో, ఖాకీ చొక్కా వెనుక ఉన్న కరుణను ఓ పోలీస్ అధికారి కళ్లకు కట్టారు. హంటర్ రోడ్డు నుంచి తన విధులకు వెళ్తున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్, జేఎస్ఎం కళాశాల వద్ద కారు స్కూటీని ఢీకొట్టిన ప్రమాదాన్ని గమనించారు. స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులు రక్తపు మడుగులో తీవ్ర గాయాలతో పడి ఉండటం చూసి ఆయన తక్షణం స్పందించారు. తన ప్రయాణాన్ని ఆపి, క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే ఒక ఆటో మాట్లాడి, గాయపడిన వ్యక్తిని అందులో ఎక్కించారు. కేవలం ఆస్పత్రికి పంపించి చేతులు దులుపుకోకుండా, స్వయంగా ఆ ఆటోలోనే తోడుగా కూర్చుని హంటర్ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులతో నేరుగా మాట్లాడి అత్యవసర వైద్య సేవలు అందేలా చూడటమే కాకుండా, భయంతో ఉన్న ఆ దంపతులకు కొండంత భరోసా ఇచ్చారు. ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటూ సాటి మనుషుల పట్ల పట్టింపు లేని ప్రస్తుత సమాజంలో, ఒక నిరుపేద



కుటుంబం ప్రాణాలు కాపాడేందుకు సకాలంలో స్పందించిన సీఐ రాజగోపాల్ తీరు నేటి యువతతో పాటు పాత తరానికి సైతం ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందుతోంది.

# ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్

**చిట్యాల, జూన్ 10( జనం సాక్షి):** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం, తగిన అనుమతులు లేకుండా తరగతులు నిర్వహించడం, ప్రముఖ విద్యాసంస్థల పేర్లను దుర్వినియోగం చేస్తూ ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య నవీన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.విద్య అనేది వ్యాపారం కాదు, ప్రతి విద్యార్థికి హక్కు. కానీ కొందరు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేయడం, తగిన ఉపాధ్యాయులు,మౌలిక వసతులు లేకుండా పాఠశాలలను నిర్వహించడం ఖండనీయమైన విషయం .జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలల గుర్తింపులను



రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.డివైఎఫ్ఐ తరపున జిల్లా అధికారులను కోరుతున్నాం. ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకుని విద్యార్థుల హక్కులను కాపాడాలి. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

## -చైర్మన్ డా.గొడిసెల సంధ్యారాణి

**రామకృష్ణాపూర్, జూన్ 10 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 3,10,16,18,21వ వార్డులలో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. కాలనీలలో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులకు స్థానికులు వివరించారు. వార్డు సభకు ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ డా.గొడిసెల సంధ్యారాణి, కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి చెత్తను పొడి చెత్తను వేరుగా చేసి ప్రతిరోజు ఉదయం తమ కాలనీలకు వచ్చే మునిసిపాలిటీ వాహనాలకు అందజేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు,



వీధి దీపాలు ఇతర సమస్యలపై వచ్చిన వినతులపై సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు మంతెన మణెమ్మ, వీనంక శ్రీనివాస్, కృపానందం, పల్లె శ్రీదేవి, బబ్బెర స్వర్ణలత, పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన తాండూర్ ఎంపీవో అనిల్ కుమార్

**తాండూర్, జూన్ 10( జనం సాక్షి)** తాండూర్ మండలం గోపాల్నగర్ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ పనులను ఎంపీవో అనిల్ కుమార్, సర్పంచ్ గట్ల నరసయ్య, కార్యదర్శి సౌందర్య పరిశీలించారు .ఈ సభలో వరదల నిర్వహణ మరియు భద్రత, ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ--2026, ఘన వ్యర్థాల నిర్వహణ ఎస్ (డబ్ల్యూ ఏం), పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, హరితహారం మరియు మొక్కల పెంపకం, గ్రామాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా చర్చించడం జరిగింది.గ్రామ సభలో తీర్మానించిన పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, త్వరలోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ,గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ, తాగునీటి సంరక్షణ, వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,



ఓటరు జాబితా సవరణలో ప్రజల భాగస్వామ్యం మరియు ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# కరెంట్ షాక్‌తో రెండు గేదెల మృతి

**కాటారం జూన్ 10( జనం సాక్షి):** జాదరావుపేట గ్రామానికి చెందిన రైతు విలాసాగరం శంకరయ్య , బొల్లం రాజేశ్వరి చెందిన రెండు గేదెలు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాయి. బాధితుల ప్రకారం , మేత కోసం గ్రామ పరిసరాల్లోకి వెళ్లిన గేదెలు కరెంట్ షాక్ గురై మృతి చెందినట్లు తెలిపారు. పశుసంపదపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బాధిత రైతులకు ప్రభుత్వం,



విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సర్పంచ్ బండి సువర్ణ రమేష్ కోరారు. అలాగే గ్రామంలో విద్యుత్ లైన్ల నిర్వహణను మెరుగుపరచి, విద్యుత్ లీకేజీలు, తెగిపోయిన తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చదివిద్దాం




**దస్తురాబాద్, జూన్ 10 (జనంసాక్షి):** మండలంలోని రేవోజీపేట్ గ్రామంలో బుధవారం మన ఊరు మనబడి ప్రోగ్రాం లో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే మన విద్యార్థులను చదివిద్దాం అని గ్రామ సర్పంచ్ కోలా మహేష్ అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు అందరు కూడా ఐక్యంగా మన గ్రామంలో ఉన్న విద్యార్థులందరినీ మన పాఠశాలలోకి పంపించి మన పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుచుకోవాలని చెప్పేసి గ్రామంలో తీర్మానించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విధంగా పాఠశాల అభివృద్ధిలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,గ్రామస్తులు అందరూ కూడా పాలు పంచుకుంటూ ఈ విద్యా సంవత్సరంలో మన పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ కు పునాది వేసే విధంగా చర్యలు చేపట్టామని ఆయన అన్నారు.

# వివిధ అభివృద్ధి పనులపై గ్రామ సభ

**నెరడిగొండ జూన్10(జనంసాక్షి):** దర్భతాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామ అభివృద్ధి పనులను చేపట్టేందుకు గ్రామ సభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సీతారాం ఆదే ఉప సర్పంచ్ సురేఖ వ్యవసాయ అధికారి ఈఓఓ బీట్ ఆఫీసర్,సీసీఓ విద్యుత్ లైన్ మెన్ టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్లు అంగన్వాడీ కార్యకర్తలు ప్రేమ్ రవి సంతోష్ విఠల్ రాజశేఖర్, అంబరావు,



రమేష్ హరీష్ తదితర గ్రామస్తులు పాల్గొని గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు.

# తాటి చెట్ల నరికివేత పై ఎక్సైజ్ పోలీసులకు పంచాయతీ కార్యదర్శి పిర్యాదు

**కాటారం జూన్ 10 ( జనం సాక్షి ) :** కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మురాన్ బాద్ శివారులో తాడిచెట్ల నరికివేతపై ఎక్సైజ్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా వందలాది తాటి చెట్లను గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేసినట్లు మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి రాకేష్ బుధవారం కాటారం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## పోగొట్టుకున్న మొబైల్ బాధితుడికి అందజేసిన ఎస్ఐ పి. సతీష్



**చిట్యాల, జూన్ 10(జనం సాక్షి ):** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా రికవరీ చేసిన పోలీసులు.చిట్యాల గ్రామానికి చెందిన సురేందర్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకుని, రికవరీ చేయాల్సిందిగా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోగా బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆదేశాల ప్రకారం,పోలీస్ స్టేషన్ సిబ్బంది కేంద్ర ప్రభుత్వ సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో మొబైల్ వివరాలను నమోదు చేసుకొని నిరంతరం సాంకేతిక నిఘా ఉంచి, సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా సదరు మొబైల్ ఫోన్ యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని, లొకేషన్‌ను గుర్తించారు. ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్‌ను పోలీస్ సిబ్బంది విజయవంతంగా రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ బుధవారం బాధితుడైన సురేందర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ఆయన సమక్షంలో భద్రంగా అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ పోగొట్టుకున్న తన విలువైన మొబైల్ ఫోన్‌ను అతి తక్కువ సమయంలోనే ట్రేస్ చేసి అప్పగించినందుకు ఎస్ఐ సతీష్‌కు,కానిస్టేబుల్ లాల్‌సింగ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

### ఆర్డీవో ఉమారాణి



**నల్లబెల్లి, జూన్ 10 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆర్డీవో ఉమారాణి అన్నారు. బుధవారం మండలంలోని నాగరాజు పల్లె గ్రామంలో ఎరుకల లలిత రఘు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ సభకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛమైన వాతావరణన్ని భావితరాలకు అందించాలని గ్రామస్తులకు సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని తెలిపారు. నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెరిగే విధంగా కృషి చేయాలని వివరించారు. వాతావరణానికి అనుకూలంగా పంటలను ఎంపిక చేసుకోని సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, పశు వైద్యాధికారి సురేష్, ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, ఉపసర్పంచ్ శోభన, పంచాయతి కార్యదర్శి విష్ణు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

### సీపీఐ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 10 ( జనం సాక్షి ) :** పెట్రోల్ డిజిల్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందించడంజరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తోట రమేష్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగ డం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని కనీసం పేదవాడు కడుపు నిండా అన్నం తినే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జీడీ యాదగిరి,బూర్ల యాద గిరి, మహంకాళి నాగరాజు, బూర్ల మల్లికార్జున్, పొన్న సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై బి ప్రవీణ్



**పర్వతగిరి, జూన్10 :( జనం సాక్షి )** తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో, హైకోర్టుతో సహా ఈనెల 20న 2వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల సివిల్, రాజీకి అనువైన క్రిమినల్, మోటారు ప్రమాద పరిహారం, బ్యాంకు రుణాలు, కుటుంబ వివాదాలు తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని కోరారు.

## భవన నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి



**వరంగల్ ఎంజీఎం,జూన్ 10(జనంసాక్షి):** భవన నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు. బుధవారం హన్మకొండ నగరంలోని వికాస్ నగర్, గోపాల్‌పూర్, భీమారం, ఎర్రగట్టుగుట్ట, ఎక్సైజ్ కాలనీ ప్రాంతాల్లో నిర్మించిన పలు భవనాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించడంతో పాటు, నిర్మాణాల కొలతలు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ సౌకర్యాలు, అనుమతుల ప్రకారం చేపట్టిన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు మరియు సాంకేతిక ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించిన నిర్మాణాలకే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయబడతాయని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, నగర ప్రణాళికాబద్ధ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భవన యజమానులు నిర్మాణాలను అనుమతులకు అనుగుణంగా చేపట్టి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ పరిశీలనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అవినాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ అధికారి



**బెల్లంపల్లి, జూన్ 10, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కటకం అంజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య, అధ్యాపక బృందంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ఐపీఈ మార్చి--2026 ఫలితాలు, అకాడమిక్ పురోగతి, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గత సంవత్సరాల కంటే మెరుగైన ఫలితాలను సాధించే దిశగా అధ్యాపకులు సమయపాలనతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించే విధంగా బోధన అందించాలని, చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రత్యేక ప్రొఫార్మా, ప్రవేశ పత్రాలను పూర్తి చేసి తల్లిదండ్రుల సంతకాలను తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన గోడపత్రికలను ఆవిష్కరించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణవేణి, సోమయ్య, లైబ్రేరియన్ నరేంద్ర కుమార్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, జూన్ 10, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 411వ సారి దుబాయ్ కి చెందిన కొలిపాక రుచిత – లక్ష్మీనారాయణ దంపతులు కుటుంబ సమేతంగా చార్ ధామ్ యాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, బిమిని కనకయ్య, సకినాల రాజేశ్వర్ రావు, నిచ్చకోల గురుస్వామి, సాయి ఈశ్వర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మార్వో మరియు సర్పంచ్



**పర్వతగిరి జున్ 10 (జనం సాక్షి)** అన్నారం షరీఫ్ గ్రామంలో 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం లో భాగంగా గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఇందిరమ్మ ఇల్లు నూతన పెన్షన్ విధానము రేషన్ కార్డు సన్న బియ్యం కరెంట్ ఫ్రీ బస్ ఫ్రీ వంటి పథకాలతో అభివృద్ధిలో నడుపుతున్న సందర్భంలో పచ్చదనం పరిశుభ్రత ప్రజారోగ్యంపై గ్రామాల అభివృద్ధి పదంలో నడిపించాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్వో టి వెంకటస్వామి ప్రసంగిస్తూ ప్రజా ప్రభుత్వం ఏడు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ బిక్షపతి ఉప సర్పంచ్ గౌడుగు ఏకాంత పాలకమండలి సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు వార్డు సభ్యులు నాగరాజు రాజబాబు రామకృష్ణ రాపోలు అనిత రవీందర్ కొండేటి కొమరమ్మ రామచందర్ అదేవిధంగా దొంత మాల పవన్ కళ్యాణ్ బత్తిని జలంధర్ మరియు గ్రామస్తులు అంగన్వాడీ వర్కర్స్ ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు వివోఏలు కారోబార్ గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు


# ధరలు తగ్గిస్తారా.. గద్దె దిగుతారా..?

## పెరిగిన ధరలపై సిపిఐ హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి



**హనుమకొండ ప్రతినిధి జూలై 10 (జనం సాక్షి) :** ప్రజలకు భారంగా పరిణమించిన అధిక ధరలను తగ్గిస్తారా. లేక గద్దె దిగుతారా. అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్తం పిలుపులో భాగంగా అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలను భారీగా పెంచిన ప్రభుత్వం తాజాగా వంట గ్యాస్ ధరలను పెంచి పేదలపై భారం మోపిందని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు తోడు నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటుతున్నా కేంద్రం నియంత్రించడంలో విఫలం అయిందని అన్నారు. జాతీయస్థాయిలో యుద్ధ వాతావరణం వల్ల ముడి చమురు రేట్లు పెరిగాయని సాకు చూపిస్తూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచితే పేదవాని జీవనం ఎలా కొనసాగాలని ప్రశ్నించారు. వంట గ్యాస్‌తో పాటు కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చిన్న చిన్న వ్యాపారస్తులు ఉపాధి కోల్పోయి రోడ్డుమీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం భాషా బోయిన సంతోష్, కొట్టెపాక రవి,జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి,బత్తిని సదానందం,మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి,రాసమల్ల దీనా, రామ రాజశేఖర్,శనిగరపు రాజ్ కుమార్,శంకర్ నాయక్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పేరుతో నకిలీగా మొక్కజొన్న కాంటాలు..? విచారణకు రైతు డిమాండ్




**పర్వతగిరి జున్ 10: (జనం సాక్షి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన రైతు కొల్లూరి రాములు పేరుతో ఆయనకు తెలియకుండా మొక్కజొన్న కాంటాలు నిర్వహించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రైతు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెం. 434/2లో ఆయనకు 4 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి ఉండగా, అందులో సుమారు ఎకరన్నరలో మొక్కజొన్న, మిగిలిన మూడు ఎకరాల్లో వరి సాగు చేశారు. దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన చీమల సంతోష్ అనే వ్యక్తి రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి, వారి పట్టాదార్ పాస్‌బుక్కు, బ్యాంకు ఖాతా వివరాల జిరాక్స్‌లు సేకరించి, రైతుల పేర్లతోనే మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కొల్లూరి రాములకు చెందిన పట్టాదార్ పాస్‌బుక్, ఖాతా వివరాల జిరాక్స్‌లు తీసుకుని, ఆయన అనుమతి లేకుండానే సుమారు మూడున్నర ఎకరాల్లో మొక్కజొన్న పండించినట్లు నమోదు చేసి కాంటాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. అయితే తాను పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో విక్రయించేందుకు వెళ్లగా, "మీ భూమిలో కేవలం ఒక ఎకరం మాత్రమే పంట నమోదై ఉంది, మిగతా భూమి ఇప్పటికే మొక్కజొన్న సాగుగా నమోదు అయింది" అని కేంద్ర నిర్వాహకులు చెప్పడంతో రైతు అవాక్కయ్యాడు. దీంతో వెంటనే చీమల సంతోష్‌ను ఫోన్‌లో సంప్రదించగా, "వేరే రైతుల పట్టా పాస్‌బుక్కు ఇప్పిస్తాను" అంటూ సమాధానం చెప్పినట్లు రైతు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, రైతు పేరుతో అనుమతి లేకుండా కాంటాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కొల్లూరి రాములు అధికారులను కోరుతున్నారు. రైతుల పాస్‌బుక్ వివరాలను దుర్వినియోగం చేస్తున్న వారిపై నిఘా పెంచాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నెక్కొండ సిఐ శ్రీనివాస్
- గ్రామాల్లో ముగిసిన గ్రామసభలు.




**చెన్నారావుపేట, జూన్ 10( జనం సాక్షి):** సైబర్ నేరాల పై గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ సిఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లాయ్యగూడెం,16 చింతల తండా, బోడ మాణిక్యం తండా, చెరువు కొమ్ము తండా, కంది గడ్డ తండా, లింగగిరి, తోపనగడ్డ తండా, పుల్లయ్య బోడు తండా, బాపునగర్ గ్రామాలలో వర్షాకాలం సన్నద్ధత పై గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వాడకం నిషిద్ధం, వన మహోత్సవం, సురక్షిత త్రాగునీరు, వరద నిర్వహణ భద్రత, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాలపై గ్రామ సభలలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో గ్రామాలలోని పైన పేర్కొనబడిన అంశాల పట్ల అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలని కోరారు. అలాగే ఎల్లాయగూడెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో నెక్కొండ సిఐ శ్రీనివాస్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామస్థులంతా కలిసికట్టుగా ఉండి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాల్లో గ్రామ సభలు ముగిసిపోయాయి.ఈ కార్యక్రమంలో లింగగిరి గ్రామ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, బాపునగర్, చెరువు కొమ్ము తండా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ వెంకట సాయి శివానంద్, ఎల్లాయగూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ తండ జగదీష్, పుల్లయ్యబోడు తండా గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏవో గోపాల్ రెడ్డి, బోడ మాణిక్యం తండా గ్రామ స్పెషల్ ఆఫీసర్ పిఆర్ఏఈ సృజన్ కుమార్, కంది గడ్డ తండా గ్రామ స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, 16 చింతల తండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ అరుణ, తోపనగడ్డ తండా స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ తిలక్ కుమార్ గౌడ్, నర్సంపేట ఏవో శశి కుమార్, జిపిఓ లు అశోక్, నరసింహస్వామి, సర్పంచులు జినుకల కనకమల్లు, మెడబోయిన రజిత కుమార్, బానోతు విక్రమ్, భూక్య ఉమా మోహన్ నాయక్, మాలోతు రామ్ చంద్రు, భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, బానోతు శారద బాలు, సహ దేవుడ జ్యోతి వెంకన్న, భూక్య బద్రి ఈర్య, పంచాయతీ కార్యదర్శులు వికాస్ మల్లికార్జున్, స్వరాజ్యం, శ్రీదేవి, ప్రియాంక, మహేష్, శ్యాం ప్రసాద్, శ్రీనాథ్, స్వప్న, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు




**దిలావర్పూర్, జూన్ 10, (జనం సాక్షి):** మన ఆరోగ్యం మన భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణ పైనే ఆధారపడి ఉందని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం దిలావర్పూర్ మండలం న్యూ లోలం గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామసభలో మాట్లాడుతూ... చెట్లను నరికి వేయవద్దని, ఎక్కువ మొత్తంలో చెట్లు నాటి వాటినీ సంరక్షించుకోవాలని సూచించారు. కావున పర్యావరణాన్ని ప్లాస్టిక్ భూతం నుండి కాపాడుకొని, మొక్కలను నాటి సశ్యాశామలం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని , 'స్టీల్ బ్యాంక్' ను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో సర్పంచ్ శ్రీలత, డిఎల్పిఓ లింగయ్య, ఎంపీడీవో అరుణరాణి, ఎంపీఓ గోవర్ధన్, ఏవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ శివకుమార్, ఏపీఓ దివ్య రెడ్డి, ఏపీఎం బోస్, ఏఈ హౌసింగ్ సనా పాతిమా, గ్రామస్తులు ఉన్నారు.

# గంజాయి సేవించిన, అమ్మినకఠిన చర్యలు

## పట్టణ ఎస్సై జాడి శ్రీధర్



**రామకృష్ణాపూర్, జూన్ 10 (జనంసాక్షి):** గంజాయి సేవించిన, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్ హెచ్చరించారు. పట్టణంలో అనుమానాస్పద ప్రదేశాలు, వ్యక్తుల ఇండ్లలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలోకి వెళ్లడానికి గంజాయి ప్రధాన కారణం అవుతుందని భావించి రామగుండం సిపి ఆదేశాల మేరకు పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గంజాయిపై ఉక్కు పాదంమోపి ప్రత్యేక టీములను ఏర్పాటు చేసిందని తెలిపారు. గంజాయి సేవిస్తున్న ప్రత్యేక ప్రాంతాలను గుర్తించామని నిత్యం ఆ ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం వద్ద బడిబాట కార్యక్రమం

**మహబూబాబాద్, జూన్ 10(జనం సాక్షి):** ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ కంబాలపల్లి ఉపాధ్యాయులు సంయుక్తం గా ఉపాధహామీ పనుల ఎర్రం కాలువ కంబాలపల్లి దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భము సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యయులు కె గిరిజ మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది అన్నారు. కావున కంబాలపల్లి గ్రామంలో నివసిస్తున్న గ్రామ ప్రజలు వారి యొక్క పిల్లలని నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి మరియు ఉన్నత పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉన్నతమైన విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కావున గ్రామస్తుల పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అన్నారు. డిజిటల్ తరగతుల బోధన,ఏ ఐ ఆధారిత విద్య బోధన, తొలిమెట్టు కార్యక్రమం, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ, పోటీ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధులుగా చేయడం. విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన రుచికరమైన భోజనము, అల్పాహారము, వ్యాయామ మరియు యోగ విద్య విద్యార్థిని విద్యార్థులకు అందించబడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఉపాధ్యాయ బృందం రామ సహాయం శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, ఆవునూరి రవి, తిరుపతి ,సతీష్ ,మల్లారెడ్డి వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, ఉపేందర్, యుగేందర్, శ్రీజ, కవిత ఉపాధి హామీ పథకం కార్మికులు అలువాల చిరంజీవి, కంబాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనికి విచ్చేసిన సుమారు 300 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 10 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలం నష్కల్ గ్రామ మాజీ సర్పంచ్ వంగాల రాం రెడ్డి మరణించగా ఆయన పార్థివా దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.రాంరెడ్డి పవిత్ర ఆత్మ కు శాంతిచేకూరాలని భగవంతున్ని ప్రార్థించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నష్కల్ గ్రామ అభివృద్ధికి రాంరెడ్డి చేసిన కృషి మరువలేని దనిఅన్నారు.మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీఇచ్చారు.ఈకార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ రాజు, మాజీ ఎంపీపీ వంగాల జగన్ మోహన్ రెడ్డి,స్థానిక నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

## వాహనాల వేలంలో ప్రభుత్వానికి రూ 7లక్షల 24వేల ఆదాయం

### మానుకోట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కిరణ్



**గూడూరు,జూన్10(జనంసాక్షి):** వివిధ కేసులలో పట్టిబడిన వాహనాలకు బుధవారం మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో గూడూరు ఎక్సైజ్ స్టేషన్లో బహిరంగ వేలం నిర్వహించగా వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా 6లక్షల రూ,,14,000 ఆదాయంతో పాటు,జీఎస్టి రూపంలో 1లక్ష,10,520రూ,, మొత్తంగా 7లక్షల 24,520రూ,,ప్రభుత్వానికి రాబడి వచ్చిందని తెలిపారు. ఈ బహిరంగ వేలంలో గూడూరు,చెన్నారావుపేట, నెక్కొండ,ఇనుగుర్తి, నర్సంపేట,వర్ధన్నపేట, మహబూబాబాద్ మండలాలకు చెందిన సుమారు 110 మంది వ్యక్తులు బహిరంగ వేలంలో పాల్గొని చేశారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈసందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పత్రిక మిత్రులకు మరియు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ ఎన్.బిక్షపతి,ఎస్సై రాజేశ్వరి, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీట్ల దొంగతనానికి పాల్పడుతున్న బీజేపీ

### మినాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఎరుకొండ రవీందర్ ఫైర్



**ఆత్మకూర్, జూన్ 10 (జనం సాక్షి):** మహిళా రిజర్వేషన్ల పేరుతో దేశంలో గొప్పలు చెప్పుకునే బీజేపీ, వాస్తవానికి మహిళా నాయకత్వాన్ని చూసి భయపడుతోందని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్ ధ్వజమెత్తారు. రాజ్యసభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల కమిషన్ తిరస్కరించడం వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "మహిళలకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని ప్రగల్భాలు పలికే బీజేపీ ప్రభుత్వం, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోంది. రాజకీయంగా మీనాక్షి నటరాజన్‌ను ఎదుర్కోలేక, ఆమె నామినేషన్‌ను అడ్డుకోవడానికి బీజేపీ నేతలు ఎన్నికల అధికారులతో కుమ్మక్కయ్యారు. ఇది కేవలం ప్రజాస్వామ్యానికే కాకుండా, మహిళా శక్తికి జరిగిన అవమానం" అని విమర్శించారు.

### "ఇది ఓట్ల దొంగతనం కాదు.. సీట్ల దొంగతనం!"

బీజేపీ చేస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రవీందర్ గౌడ్ అన్నారు. "ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేకనే, ఇలాంటి చిన్న చిన్న సాకులతో నామినేషన్లను తిరస్కరింపజేస్తున్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదని, ఏకంగా ఎన్నికల ప్రక్రియనే అపహాస్యం చేస్తూ సాగిస్తున్న 'సీట్ల దొంగతనం' అని ఆయన ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ వంటి అగ్రశ్రేణి మహిళా నాయకురాలిని రాజకీయంగా అణచివేయాలని చూడటం బీజేపీ దిగజారుడు తనానికి నిదర్శనం" అని ఆయన ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థలను తన చెప్పుచేతుల్లో ఉంచుకుని, ప్రత్యర్థులపై ఇలాంటి కుతంత్రాలు చేయడం బీజేపీకే చెల్లిందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఎరుకొండ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- జీపి సిబ్బందికి హెల్మెంట్లు అందజేత.
- ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలి.
- జీపీ కార్యాలయంలో మొక్కను నాటిన మానుకోట జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్.
- గంజాయి సమాచారం అందిస్తే రూ 5000బహుమతి.



**గూడూరు,జూన్10(జనంసాక్షి ):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని మానుకోట జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ అన్నారు.బుధవారం గూడూరు మెజార్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అధ్యక్ష తన నిర్వహించిన అరైవ్ -అలైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పి హాజరైనారు.ఈసందర్భంగా ఎస్పి శబరిష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌తో పాటు,రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,హెల్మెంట్ అనేది తలకు రక్షణను కల్పిస్తుందని, ప్రమాదాల సమయంలో తలకు గాయలను తగ్గించి, ప్రాణప్రాయం నుంచి రక్షించే కావచంగా ఉపయోగపడుతూ,గాలి, దుమ్ము,వర్షం,పురుగుల నుండి రక్షణను కల్పిస్తుందని తెలిపారు.హెల్మెంట్ వాడేటప్పుడు స్ట్రాఫ్‌ను తప్పనిసరిగా బిగించాలని, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీటు బెల్ట్ వాడాలని,సెల్ ఫోన్ మాట్లాడుతూ బైక్ పై ప్రయాణం చేయకూడని,హెల్మెంట్ లేకపోవడం వల్ల ప్రమాదాల్లో యువకులే అధికంగా చనిపోతున్నారని అన్నారు.నో.. హెల్మెంట్.. నో.. ఎంట్రీ పేరుతో గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు సర్పంచ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై ఉక్కుపాదం మోపుతామని, గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందిస్తే రూ,, 5000బహుమతి అందజేసి, వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిదంగా ప్రతి గ్రామంలో సీసీ పూటేజీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కను నాటారు. ఈకార్యక్రమంలో ఆర్టిఓ శంకర్ నాయక్,ఎఫ్ఆర్ఓ ప్రసాద రావు,ఉప సర్పంచ్ చంటి స్వామి,సీడీపీఓ నీలిమా,ఎంపీడీఓ సత్యనారాయణ,నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్,సీఐ వినయ్ కుమార్,ఎస్ఐ గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, వార్డ్ మెంబర్స్,అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలి

### తాళ్ల నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి



**గోవిందరావుపేట. జూన్. (జనం సాక్షి)10.06.26.** తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలోనే ఒక మహోన్నత ప్రజా ఉద్యమమని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం రైతాంగం సాగించిన ఈ పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో నాగరాజు. ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా 1946 నుంచి 1951 వరకు సాగిన తెలంగాణ సాయుధ పోరాటం సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం జరిగిన చారిత్రక ఉద్యమమని తెలిపారు. ఈ పోరాటం ద్వారా వేలాది మంది రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు తమ ప్రాణత్యాగాలతో ప్రజల హక్కుల సాధనకు మార్గం చూపారని కొనియాడారు. నేటి విద్యార్థి యువత తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను అధ్యయనం చేసి, అందులోని త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో పెరుగుతున్న అసమానతలు, విద్యా రంగ సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతూ సమాన హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు ఎస్ఎఫ్ఐ తరఫున ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు మమత, కిరణ్, శంకర్, రంజిత్ రెడ్డి, శంకర్ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ , రవి, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, రాకేష్.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు నిరసనగా పోచమ్మ మైదాన్‌లో కాంగ్రెస్ పార్టీ ధర్నా



**వరంగల్ ప్రతినిధి, జూన్10 (జనం సాక్షి):** వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సెంటర్లో భారతదేశం లో జరుగుతున్న రాజ్యసభ ఎన్నికల సందర్భంగా మధ్యప్రదేశ్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ నామినేషన్ తిరస్కరణకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నగరంలోని పోచం మైదాన్ సెంటర్లో ప్రధానమంత్రి మోడీ అమిత్ షా దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. బుధవారం వరంగల్ పోచమ్మ సెంటర్లో మీనాక్షి నటరాజ్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించినందుకు నిరసనగా నరేంద్ర మోడీ అమిత్ షా దిష్టిబొమ్మను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో దాహనం చేశారు. నామినేషన్ తిరస్కరించినందుకుగాను ఎఐసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఎన్నికల అధికారిని సంప్రదించడానికి ప్రయత్నించగా కనీసం సమాధానం చెప్పకపోగా తెలంగాణలో క్రిమినల్ కేసు ఉన్నదని చెప్పి తిరస్కరించడం ఏకపక్ష నిర్ణయమని విమర్శించారు. నామినేషన్‌కు సంబంధించి ఏ విధమైన ప్రూఫ్ గానీ బహిర్గతం చేయకపోవడం బిజెపి యొక్క నిరంకుశత్వానికి అద్దం పడుతుందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ చోట యాత్ర ద్వారా బిజెపి ఓటు చోరీ చేస్తా ఉందని చెప్పి దేశం మొత్తం ఓవైపు ప్రచారం చేస్తా ఉంటే నరేంద్ర మోడీ అమిషాలు కాదు సీట్ చోరీ కూడా చేస్తామని చెప్పి దీని ద్వారా నిరూపించుకోవడం జరిగిందని అన్నారు.ఈ సీట్ చోరీ ద్వారా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అపాసపాలు చేయడం సంకేతంగా భావించాలని తెలిపారు. ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన మీనాక్షి నటరాజ్యం ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు ఇస్తే కార్పొరేటర్లకు అండగా ఉండే బిజెపి పార్టీ దానిని జీర్ణించుకోలేక దొంగ సాకులు చెప్పి ఆమె యొక్క నామినేషన్ తిరస్కరించడం సిగ్గుచేటు అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ విమర్శించారు. మీనాక్షి నట్రాజన్ దాఖలు చేసిన నామినేషన్ను అమలుపరచాలని చెప్పి డిమాండ్ డిమాండ్ చేశారు. బిజెపి యొక్క కుటిలత్వాన్ని ప్రతి గ్రామాన అలాగే దేశం మొత్తం తెలిసే విధంగా కార్యక్రమాలు తీసుకుంటామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గుండేటి నరేందర్ బసవరాజు శిరీష శ్రీమాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, జన్ను రవి, కరాటే ప్రభాకర్ ఆరెల్లి రవి, యువజన కాంగ్రెస్ నాయకుడు కొరివి పరమేష్, సలీం పాషా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు, మాజీ కార్పొరేటర్లు దామెర సర్వే, జన్ను రవి, జన్ను అరుణ్, మహిళా అధ్యక్షురాలు నారగోడు స్వప్న, సోషల్ మీడియా ఇంచార్జ్ సోమలక్ష్మి కొయ్యడ ఉమా, జన్ను.శ్యామ్,గిన్నారం రాజు కోదాటి అనిల్ తోట హరీష్ రాముల బాబురావు, నరియ శ్రీనివాస్ గజల్ లింగమూర్తి, జన్ను ఆదామ్, జై సన్ దినేష్, తజముల్కాన్ కొద్దూస్, బోలేశా, ప్రవీణ్, సత్తార్ నసీర్, మసుక్ ,పుష్ప సాయి, పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్ మరియు గ్యాస్, నిత్యవసర ధరలు తగ్గించాలి

## సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ డిమాండ్

**తొర్రూరు ,జూన్ 10 (జనం సాక్షి):** ఈరోజు కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచినందున దానికి నిరసనగా సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలనే నినాదంతో ధర్నా కు బయలుదేరిన తొర్రూర్ సిపిఐ నాయకులు . ఈ సందర్భంగా లిసిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్ మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరొక మాట అమలు చేస్తూ ఎన్నికల హామీలను విస్మరించి దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఆదానీ, అంబానీలకు కట్టబెట్టి దేశ సంపధను లూటీ చేస్తుంది అన్నారు, అందులో భాగంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు ఏమాత్రం పెరుగక పోయినా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఒకే నెలలో మూడు సార్లు పెంచితే ధాని మూలాన మార్కెట్ లో ప్రతీ వస్తువు ధర



పెరిగి బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొనలేని పరస్తితులు ఉన్నందున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, డిమాండ్ చేసారు, అలాగే పెంచిన ఎరువులు,పురుగు మందులు, విత్తనాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శిలు పేరబోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, నాయకులు మంగళ పెల్లి చంద్రయ్య, యాకయ్య, పసుల యాకయ్య, నలగంటి వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కిట్లను పంపిణి చేసిన పొట్లపల్లి శ్రీధర్‌రావు



**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 10 ( జనం సాక్షి ) :** గౌడ సోదరులు ప్రమాదాలకు గురికాకుండా వారికి భద్రత కల్పించాలనే లక్ష్యంతో బిసి సంక్షేమ శాఖ, ఏక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అంద జేసిన కాటమయ్య రక్షణ కిట్లను చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు చిల్పూర్ మండలం లోని పల్లగుట్ట గ్రామానికి చెందిన గీతా కార్మికులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం అందజేసిన కాటమయ్య రక్షణ కిట్లను ఎంఎల్ఏ కడియం శ్రీహరి నాయకత్వంలో గీతా కార్మికులకు అందించడం జరిగిందని అన్నా రు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని అన్నారు. 10 వేల రూపాయల విలువ చేసే కాటమయ్య రక్షణ కిట్లను రాష్ట్రప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తు న్నట్లు వెల్లడించారు. గౌడ సోదరులు వాటిని పక్క న పెట్టకుండ తప్పకుండా ఉపయోగించాలని అన్నారు. గ్రామాలలో కుల సంఘాల ఆధ్వర్యంలో రక్షణ కిట్లను ఉపయోగించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనగం దుల నర్సింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,నాయకులు ఎనగందుల రత్నాకర్ రెడ్డి, సుధాకర్, గీతా కార్మికులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన

## మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్

**పరకాల, జూన్ 10 (జనం సాక్షి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రోజున ప్రత్యేక వార్డు సభను నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావు శెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల నుండి స్వీకరించిన వినతులను క్రోడీకరించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ కు ఆదేశాలు ఇచ్చారు.వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చైర్మన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం దిశగా కొనసాగుతున్న వార్డు సభలు



చాలా పెద్ద ఎత్తున సక్సెస్ అవుతున్నాయని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల పట్టణాన్ని ప్రత్యేక దృష్టి పెట్టి అనేక సమస్యలను పరిష్కార దిశగా పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా వాళ్ళు చర్యలు తీసుకుంటున్నారనీ అన్నారు. అధిక మొత్తం నిధులతో పట్టణంలో ఉన్న డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను పరిష్కారం చేస్తూ ముందుకు సాగుతున్నారని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, వార్డు ఆఫీసర్ బుచ్చి రాజు, ఎండి రంజాన్ అలీ, ఎండి షఫీ, దుప్పటి రాజేష్, జేరిపోతుల గోపి, పూసల సదానందం, లక్కం బిక్షపతి, ఒంటేరు సురేష్, జావిద్, నజీర్, కొయ్యడ కుమార్, ఏకు సురేష్, వక్కిలి రాహుల్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రంగసాయిపేటలో గ్రామసభ




**వరంగల్ ఈస్ట్, జూన్ 10 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగసాయపేట శ్రీ మహంకాళి దేవాలయ ప్రాంగణంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. వార్డు ఆఫీసర్ మధు అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పచ్చదనం పరిశుభ్రత మొదలైన అంశాలపై అవగాహన కలిగించారు. అదేవిధంగా పలువురు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ప్రధానంగా గృహాలు, పెన్షన్స్ తోపాటు స్థానికంగా రోడ్లు, మోరీలు, పారిశుద్ధ్యం మొదలైన సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. అదేవిధంగా శ్రీ మహంకాళి దేవాలయ ప్రాంగణం లో ఉన్నటువంటి విశాలమైన స్థలం ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు నిరంతరం ఉపయోగిస్తున్నారనీ కానీ ఇటీవల కొందరు స్థలంలో పాన్ షాప్స్, మిర్చి బండిలు పెడుతూ ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా మారిందని వాటిని తొలగించాలంటూ వార్డ్ ఆఫీసర్ కు వినతిపత్రంతోపాటు మౌఖికంగా విన్నవించారు. ఎవరికి ఇబ్బంది కలిగించకుండా వివిధ వర్గాల ప్రజలు స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో తగిన విధంగా స్పందించనున్నట్లు వార్డ్ ఆఫీసర్ తెలిపాడు. కార్యక్రమంలో మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ స్వామి, మాజీ కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కేడల పద్మ, డాక్టర్ రమ్య, సి ఓ ప్రవీణ్, దామర కొండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ మహాధర్నా

- వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకి మోడీని గద్దె దించుతాం
- ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 10(జనం సాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది సిపిఐ శ్రేణులు స్థానిక ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాధర్నా నిర్వహి, ఆందోళనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలంతా ఏకమై మోడీని గద్దె దించుతాం అన్నారు. 12 ఏళ్ల మోడీ పాలనలో అధిక ధరలకు హద్దు లేదు అన్నారు. దేశంలో సామాన్యుడు ధర భారాలతో నలిగిపోతున్నాడన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనె, పప్పులు ఇలా నిత్యవసర ప్రతి వస్తువుపై ధరలు పెంచి కార్పొరేట్లకే దేశ సంపద దోచిపెడుతున్నాడన్నారు. ఒకవైపు నీటి పరీక్ష లీకై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం దానిపై నరేంద్ర మోడీ నోరు మెదపలేదన్నారు. వెంటనే సంబంధిత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భర్త రఫ్ చేయాలన్నారు. మోడీ పాలనలో అచ్చేదిన్ కాదని సామాన్యుడు సచ్చేదిన్ అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగుల నడ్డి విరిచిందన్నారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని, అంబానీలకే గులాంగిరి చేస్తూ వారి డబ్బుతోనే ప్రతి ఎన్నికల్లో గెలుస్తుంది అన్నారు. దేశ సంపద కేవలం ఆదాని, అంబానీ జేబులోకే పోతుందని, వారికి మాత్రమే ప్రధానిగా మోడీ పని చేస్తున్నాడు. అన్నారు వంటగ్యాస్ ధర హిస్టారీతిన




పెంచుతున్నాడు అన్నారు. ఒకవైపు కృత్రిమ కొరత సృష్టిస్తూ పెట్రోల్ డీజిల్ ప్రజలకు అందుబాటులో లేకుండా మోడీ చూస్తున్నాడని ఇది కేవలం కార్పొరేట్లకే మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అధిక ధరలను నియంత్రించకుంటే మోడీకి వచ్చే ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ ఆందోళనలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పెరుగు కుమార్, రట్శపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, వరిపెల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు, తండ సందీప్, చొప్పరి శేఖర్ ,సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, భైస స్వామి, బందు మహేందర్, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, మేక వీరన్న, కేదాసు రమేష్, అజ్మీరా వేణు, మాలోతు రవీందర్, తురక రమేష్, పోలేపాక వెంకన్న, వంకాయలపాటి చిరంజీవి, ఆబోతు అశోక్, కూరాకుల పాల్, తూటి వెంకటరెడ్డి, మాగంలోకేష్, చిర్ర సత్యనారాయ, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామకిష్టాపూర్ గ్రామంలో గ్రామసభ



**టేకుమట్ల జూన్ 10 జనంసాక్షి** రామకృష్ణ పూర్ (వి) గ్రామంలో సర్పంచ్ నాంపల్లి వీరేశం ఆధ్వర్యంలో 99 ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామంలో తాగునీటి సరఫరా, పైప్ లైన్ లికేజీలు, డ్రైనేజీ కాలువల పూటిక తీత, విద్యుత్తు సరపర, పారిశుద్ధ్యం లాంటి పనులను చేసామన్నారు.గ్రామంలో పోచమ్మ గుడికి 5 లక్షల రూపాయలతో గుడి నిర్మాణానికి,పొలాలకు వెళ్లే దారికి 20 లక్షల రూపాయలతో పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రభుత్వ స్కూల్లో ఎక్కువ సంఖ్యలో పిల్లలు చేర్పించడం లాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.గ్రామ ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌడ సురేష్ ,ఏపీవో రమేష్, జిపిఓ చిరంజీవి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, జేఎల్ఎం కృష్ణ,ఉప సర్పంచ్ కన్నూరి స్వరూప,వార్డు మెంబర్లు కర్రె కోమల, చెక్క స్వరూప, కుమ్మరి రవి, అల్లకొండ వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లలో వేగం పెంచాలి

- వీవో భవనాల నిర్మాణాలు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి, జూన్ 10(జనంసాక్షి) :** ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచాలని, వీవో భవనాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఉపాధి హామీ పథకం, వీవో భవనాల నిర్మాణ పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ప్లాంటేషన్, సామాజిక భద్రతా పెన్షన్లు, ఇందిరా మహిళా శక్తి కేంద్రం, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య గణనీయంగా పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీవో భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి దశలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న వివిధ కేటగిరీల సామాజిక భద్రతా పెన్షన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన పెన్షన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇందిరా మహిళా శక్తి కేంద్రం భవనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిర్చి–పసుపు ప్రాసెసింగ్ యూనిట్, ఇప్పపూల లడ్డు తయారీ యూనిట్ కార్యకలాపాలు, ఉత్పత్తుల క్రయవిక్రయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆదాయాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఆర్‌డీఏ పిడి చంద్రశేఖర్, అదనపు పీడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**ములుగు ప్రతినిధి, జూన్ 10(జనంసాక్షి) :** 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక బి"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్తంగా బుధవారం ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి వి అరుణ దేవి, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ �a నోడల్ అధికారి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ (సుప్స్) నిషేధం గురించి వివరించారు. రోజువారీ జీవితంలో సుప్ లకు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను స్వీకరించడం, ఎస్ డబ్ల్యు ఎం –2026 నిబంధనలు, సుస్థిర అభివృద్ధి కోసం సీఈఆర్ a సిఎస్ఆర్ అమలు, అలాగే 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' కోసం సాంకేతికతలను స్వీకరించడం గురించి తెలియజేశారు. సౌర శక్తి, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం మరియు గ్రీన్ మోడలింగ్ టెక్నాలజీస్ వంటి సహజ వనరుల పరిరక్షణపై ఒక ఇంటరాక్టివ్ సెషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ (ఎండిఆర్ఎంఏ) అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బాదం, ములుగు జిల్లా సమావేశ మందిరంలో ఆతిథ్యమిచ్చారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంపై ఆసక్తి చూపించి, సెషన్‌లో చురుగ్గా చర్చలో పాల్గొన్నారు.



## స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ గా డాక్టర్ వాణిశ్రీ

**స్టేషన్ ఘన్‌పూర్ , జూన్ 10 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ గా డాక్టర్ వాణిశ్రీ బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు స్టేషన్ ఘన్పూర్ డివిజన్లో పని చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓగా పనిచేసిన డాక్టర్ సుధీర్ సాధారణ బదిలీలో భాగంగా ములుగు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓగా బదిలీ అయ్యారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాలో పి ఓ ఎం హెచ్ ఎన్ గా పనిచేసిన డాక్టర్ వాణిశ్రీ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ గా, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారినిగా బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వాణిశ్రీ కి స్థానిక పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లు,కార్యాలయసిబ్బంది పుష్పగుచ్ఛంఇచ్చి, శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



**చిట్యాల, జూన్ 10( జనం సాక్షి):** వర్షాకాలం దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పోచంపల్లి సతీష్ సూచించారు. భారీ వర్షాలకు ఇళ్లు కూలే ప్రమాదం ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు వెళ్లాలి. పిల్లలను వర్షపు నీటిలో, గుంతల వద్ద, చెరువులు లేదా కుంటల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. వర్షాలు, వరదలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను, పుకార్లను నమ్మవద్దని తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- గంజాయి సమాచారానికి రూ.5,000 నగదు బహుమతి..
- జిల్లా ఎస్పీ డా.పి. శబరీష్, ఐపీఎస్..



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్ (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ)" కార్యక్రమం, రహదారి భద్రత మరియు గంజాయి నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి. గ్రామస్తులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేసిన ఎస్పీ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలు అమలు చేస్తున్న "నో హెల్మెట్ – నో ఎంట్రీ" విధానాన్ని అభినందించిన ఎస్పీ, ఈ నిర్ణయం తీసుకున్న గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశంసించారు. "నో హెల్మెట్ – నో ఎంట్రీ" విధానాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గంజాయి వంటి మాదకద్రవ్యాలను గ్రామాల్లోకి రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా నిర్ణయించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులను ఎస్పీ అభినందించారు. గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొంటూ, గంజాయి విక్రయాలు లేదా సరఫరాకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం 8712656999 నంబర్‌కు అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, గూడూరు సి.ఐ విజయ్, ఎస్.ఐ గిరిధర్, ఎం.ఆర్.ఓ నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, సర్పంచ్ సునీత కొమ్మలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యాదవ చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి గా పల్లెవేని రవీందర్



**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన పల్లెవేని రవీందర్ యాదవ్ నురాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకో గా అనంతరం ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కమిటీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని అమ్ము చేయకుండా బిసి సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడతానని యాదవ సంఘాలకు నా వంతుగా కృషి చేస్తూ వారి అభివృద్ధి కోసం పాటుపడతానని ఈ సందర్భంగా మీడియా ద్వారా వివరించారు వారితోపాటు రాష్ట్ర చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ యాదవ్ పోలవేణి పోచమల్లు యాదవ్ . మంతుర్తి సమ్మయ్య యాదవ్ పోతర వేణి లింగమూర్తి యాదవ్ గార్లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నాకు సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల వద్దకే పాలన

### మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్



**పరకాల, జూన్ 10 (జనం సాక్షి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం రోజున ప్రత్యేక వార్డు సభను నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావు శెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల నుండి స్వీకరించిన వినతులను క్రోడీకరించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ కు ఆదేశాలు ఇచ్చారు. వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, వార్డు ఆఫీసర్ బుచ్చి రాజు, ఎండి రంజాన్ అలీ, ఎండి షఫీ, దుప్పటి రాజేష్, జేరిపోతుల గోపి, పూసల సదానందం, లక్కం బిక్షపతి, ఒంటేరు సురేష్, జావిద్, నజీర్, కొయ్యడ కుమార్, ఏకు సురేష్, వక్కిలి రాహుల్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ : అడుప మహేష్



**హనుమకొండ ప్రతినిధి జులై 10 (జనం సాక్షి) :** రాజ్యసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ వ్యవహరిస్తున్న ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా కాలరాసే విధంగా ఉందని హనుమకొండ జిల్లా వాస్తవ్యులు పీసీసీ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ ధ్వజమెత్తారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అడుప మహేష్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభ ఎన్నికల అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్ ను తిరస్కరించడం బిజెపి కుట్ర అని అన్నారు.